BHARATH SAMACHAR DIGITAL

7, నవంబర్ 2026, శనివారం భారత్ సమాచార్

రేవంత్ రెడ్డి బర్త్ డే స్పెషల్.. విలేజ్ టు CM ఇంట్రెస్టింగ్ జర్నీ!



భారత్ సమాచార్, హైదరాబాద్: రాజకీయాల్లోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఒక లక్ష్యం ఉంటుంది. కానీ ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టుదల, పోరాటం, ఓర్పు అవసరం. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రయాణం కూడా అలాంటి ఎన్నో మలుపులతో సాగింది. 2006లో మిడ్జిల్ నుంచి ZPTCగా మొదలైన ఆయన ప్రస్థానం.. 2007లో MLC, 2009లో కొడంగల్ MLA, 2019లో మల్కాజిగిరి MP స్థాయికి చేరింది. 2021లో TPCC అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు నాయకత్వం వహించారు. చివరకు తెలంగాణ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. విమర్శలు, రాజకీయ సవాళ్లు ఎదురైనా తనదైన శైలిలో ముందుకు సాగారు. నవంబర్ 8న సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్పెషల్ స్టోరీ.



© 2026 Bharath Samachar